
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 339 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 18-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## పోరాటాల స్ఫూర్తితో ఆధునిక తెలంగాణ

**- ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే ప్రజాపాలనకు పునాదులు - సెప్టెంబరు 17 అంటే గతమే కాదు.. - బాధ్యత కూడా గుర్తు చేసే రోజు - ప్రజాపాలన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం జరిపిన పోరాటాల చరిత్రను మరువబోమని.. ఆ పోరాటాల స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల మాటకు విలువ ఇవ్వడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం, హక్కులను కాపాడటం, ప్రభుత్వ వనరులు అందరికీ చేరేలా చూడటమేనని తెలిపారు. గురువారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం నివాళులర్పించారు.

అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలన వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, భూమి–భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ప్రజలు అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలే ప్రభుత్వ నిర్ణయాలకు ప్రామాణికమని పేర్కొన్నారు. రాష్ట్ర తలసరి

3లో

## సుస్థిరతతోనే పెట్టుబడులు!




**- మోదీ.. సరైన సమయంలో సరైన నాయకుడు - ఏపీకి కేంద్రం నుంచి పెద్దఎత్తున సహకారం - వారాణసీ-వడ్‌నగర్ సేవా అభియాన్‌లో సీఎం - అవి వస్తే ఉపాధి, అభివృద్ధి: చంద్రబాబు**

**అమరావతి, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** 'సుస్థిరతతో నమ్మకం పెరుగుతుంది. నమ్మకంతో పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడుల వల్ల ఉద్యోగాలు సమకూరుతాయి. అభివృద్ధీ జరుగుతుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీని దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడిగా అభివర్ణించారు. మోదీ పాతికేళ్ల ప్రజాప్రస్థానాన్ని పురస్కరించుకుని గురువారం వారాణసీలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన 'వారాణసీ–వడ్‌నగర్ సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు.దేశాన్ని మోదీ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా జాతి ప్రయోజనాల కోసం పనిచేస్తున్న ఆయనకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తన ప్రసంగంలో పిలుపిచ్చారు. కాశీ పుణ్యక్షేత్రం మోదీ కర్మభూమి అని.. వారాణసీకి నేతను ఎన్నుకోవడమే కాదు...దేశానికి ఓ గొప్ప నాయకుడిని అందించిందని తెలిపారు. 'వీకేఎస్ అనేది అభివృద్ధి మంత్రం.. ఈ మంత్రంతో దేశం అభివృద్ధిపథంలో దూసుకుపోతోంది.

వీ అంటే వడ్‌నగర్.. కే అంటే కాశీ.. ఎస్ అంటే సెప్టెంబరు' అని చెప్పారు. ఎన్‌డీఏ ఐక్యతే దేశానికి బలమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం పెద్దఎత్తున సాయం అందిస్తోందన్నారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు ఇస్తున్న మద్దతును రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువలేరని తెలిపారు. దేశంలో భిన్న సంస్కృతులు, భిన్న భాషలు ఉన్నా.. దేశాభివృద్ధి, ఆత్మనిర్భరతే మన లక్ష్యమన్నారు. సుస్థిరత వల్లే ఇది సాధ్యమవుతుందని స్పష్టంచేశారు.

### ప్రపంచం సంక్షోభంలో కూరుకుపోతున్న వేళ

మోదీ ప్రభుత్వ విజయాలను చంద్రబాబు వివరించారు. 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని.. 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందుతున్నాయని చెప్పారు. 'జల్‌జీవన్ మిషన్, అమృత్ వంటి పథకాల ద్వారా 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఇవి అంకెలు మాత్రమే కాదు.. వీటి వెనుక పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధి–సంక్షేమం ఉంది. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. ఇందులో ఎలాంటి మధ్యవర్తులూ లేరు. నేరుగా రైతుల ఖాతాలకే నగదు

4లో

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు..

**బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వేడుకలు..**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుక లను అత్యంత ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమాని కి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా విశ్వకర్మ భగ వానుని చిత్రపటానికి పూ లమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా నాయకు లు మాట్లాడుతూ... శిల్ప కళా ప్రవీణులు, సృష్టికర్త అయిన విశ్వకర్మ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపు నిచ్చా రు. సమాజ నిర్మాణంలో, దేశ సాంప్రదాయ చేతి వృత్తుల అభివృద్ధిలో విశ్వకర్మ వంశీయుల సేవలు చిరస్మరణీయమని కొనియా డారు. చేతివృత్తుల వారి సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఈ సంద ర్భంగా నేతలు నొక్కి చెప్పా రు.ఈ కార్యక్రమంలో ప్రము ఖులు డాక్టర్ భాస్కర్ రావు కానతాల, డాక్టర్ సురేందర్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, డాక్టర్ శైని భవాని, శ్రీమతి ఉమారాణి, రవీంద్ర చారి తదితరులతో పాటు పలు వురు స్థానిక బీజేపీ నేతలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారు.

## మోదీ@ 76

**- ప్రధానికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** ప్రధాని మోదీ 76వ పుట్టిన రోజును జరుపుకొన్నారు. గురువారం జన్మదినం సందర్భంగా మోదీకి దేశ, విదేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. 'గత 25 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా, ప్రధానిగా సుపరిపాలనలో అనేక కొత్త ప్రమాణాలను నెలకొల్పారు. సమ్మిళిత అభివృద్ధికి కొత్త దిశను చూపారు' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. 'దేశసేవనే జీవిత ధ్యేయంగా సాగుతున్న మోదీ జీవితం కోట్లాది మందికి స్ఫూర్తి.. ఆయన నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో కొత్త శిఖరాలను అధిరోహించాలి' అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆకాంక్షించారు. ఇటు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రులు విజయ్, వీడీ సతీశన్, హిమంత బిశ్వ శర్మ, పుష్కర్‌సింగ్ ధామి, ప్రేమ్‌సింగ్ తమాంగ్ తదితరులు.. సినీ రంగ ప్రముఖులు షారుఖ్ ఖాన్, అజయ్ దేవగన్, కమల్‌హాసన్, మోహన్‌లాల్, చిరంజీవి, మహేశ్‌బాబు కూడా

4లో


వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?



బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?

అయితే రండి...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**జవహర్ నగర్, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జవహర్ నగర్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నోబుల్ స్కూల్ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న పోరాటయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.



ఈ సందర్భంగా కళికోట కమలాకర్ మాట్లాడుతూ నిజాం పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన సైనిక చర్య అనంతరం హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొంటూ, విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యురాలు మహేశ్వరి గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మరాఠి బాబు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లిఖిత యాదవ్, డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు పుల్లూరి అనిల్, బొమ్మ యాదగిరి, ఉపాధ్యక్షుడు తేలు శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకురాలు ముత్యం సుజాత, జిల్లా ఎస్సీ మోర్చా నాయకుడు రాంబాబు, యువ నాయకులు చందు కురుమ, దుస్స లక్ష్మీనారాయణ, సత్యం, ఇంద్రపాల భవాని, రేసోజు భవాని తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు పట్టణంలో ఘనంగా శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు..!!

### - కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే శ్రీ పరిగెల మురళీకృష్ణ!!

**కోడుమూరు, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం, ప్రజా సేవలో 25 సంవత్సరాలలు పురస్కరించుకుని సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కోడుమూరు నియోజకవర్గంలోని కోడుమూరు పట్టణ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ పరిగెల మురళీకృష్ణ గారు హాజరయ్యారు.





ఈ సందర్భంగా శ్రీ పరిగెల మురళీకృష్ణ గారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాలనలో దేశంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాల్లో భాగంగా రోగులకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ కోడుమూరు నియోజకవర్గ హెల్త్ ఇన్‌చార్జ్ రమేష్ యాదవ్ గారు, ఎస్టీ మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షులు ఆవుల రమేష్ గారు, కోడుమూరు మండల ఇన్‌చార్జ్ మాదసి కురవ మద్దిలేటి గారు, కృష్ణ, శ్రీరాములు, రంగస్వామి, లక్ష్మీ నారాయణ, భాస్కర్, ఎస్.కె. చాంద్ బాషా, రామచంద్ర, ఉరుకుందు, వీరన్న, జగదీష్, నరేష్, సుంకన్న, హనుమంతు, గిడ్డి స్వామి, వెంకటరామయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ విమోచన దినోత్సవం

**రంగారెడ్డి, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో తెలంగాణ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజే అడ్వకేట్ జేఏసీ నాయకులు, రాష్ట్ర గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు .జూ. గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. సెప్టెంబర్ 17కు ఉన్న చారిత్రక ప్రాధాన్యతను, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన సాయుధ పోరాటాన్ని, త్యాగాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంత ప్రజలు స్వేచ్ఛ, సమానత్వం కోసం వీరోచిత పోరాటం చేశారని గుర్తుచేశారు. అలాగే హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో తొలి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ వహించిన కీలక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ న్యాయవాదుల సంఘం ప్రతినిధులు విప్లవ్ రెడ్డి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్' ప్రారంభం

### - బ్రాండ్ అంబాసిడర్లుగా హర్భజన్ సింగ్, సురేష్ రైనా - 32 జట్లు, 127 మ్యాచ్‌లు..



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** భారత సాఫ్ట్‌బాల్ క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి చేర్చే లక్ష్యంతో 'ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్' రెండో సీజన్ అట్టహాసంగా ప్రారంభమైంది. తొలి సీజన్‌తో పోలిస్తే దాదాపు మూడు రెట్ల విస్తృతితో దేశవ్యాప్తంగా 32 జట్లు, 127 మ్యాచ్‌ల భారీ షెడ్యూల్‌ను లీగ్ నిర్వాహకులు ప్రకటించారు. ప్రముఖ క్రికెట్ దిగ్గజాలు హర్భజన్ సింగ్, సురేష్ రైనా బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వీక్షకులకు చేర్చేందుకు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, స్కీనాక్స్, మైఆసియా వంటి సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకున్నారు.

ఈ సందర్భంగా ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గంగాధర్ రాజు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం సాఫ్ట్‌బాల్ క్రికెట్‌ను ప్రజలు గుర్తించేలా చేయడానికి ప్రయత్నించేవాళ్లమన్నారు. ఇప్పుడు మా వద్ద 32 జట్లు ఉన్నాయన్నారు. చాలా జట్లలో చిన్న చిన్న పట్టణాల నుంచి ఆటగాళ్లు వచ్చారన్నారు. సీజన్ 2 ప్రత్యేకత ఇదేనన్నారు.

ఈ సందర్భంగా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ మాట్లాడుతూ లీగ్ ఎంత పెద్దదైతే అంత ఎక్కువ మంది యువ ఆటగాళ్లకు గుర్తింపు దక్కే అవకాశం ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా సోనీ స్పోర్ట్స్ ఏవీపీ కౌశిక్ కల్లూరి మాట్లాడుతూ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో కేవలం ఒక ఆటను టెలివిజన్‌లో ప్రసారం చేయడమే కాదన్నారు. ఈ ఆటకు ఒక ప్రత్యేకమైన నేపథ్యం ఉందన్నారు. ఎందుకంటే, ఇది అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన ఆటగాళ్లకు పెద్ద వేదికపై తమ ప్రతిభను చాటుకునే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. సీజన్ 2 ఇంత భారీ స్థాయిలో విస్తరిస్తున్న తరుణంలో ఈ ప్రయాణంలో భాగస్వాములు కావడం, ఈ క్రీడను మరింత విస్తృతమైన ప్రేక్షకులకు చేర్చడంలో సహాయపడటం మాకెంతో ఉత్సాహాన్నిస్తోందని తెలిపారు. మా అనుబంధం ఆటగాళ్లకు, జట్లకు క్రీడకు మరింత గుర్తింపును తెస్తుందని, దేశవ్యాప్తంగా మరింత మంది యువ క్రికెటర్లు ఈ క్రీడలో తమకూ ఒక స్థానం ఉందనే నమ్మకాన్ని కలిగించేలా ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైఆసియా ప్రతినిధి నూరుల్ అమీన్ మాట్లాడుతూ ఇది కేవలం ఒక్క సీజన్‌కు మాత్రమే పరిమితమైన స్పాన్సర్‌షిప్ కాదన్నారు. భారతదేశంలో సాఫ్ట్‌బాల్ క్రికెట్ వృద్ధిపై పెట్టిన దీర్ఘకాలిక పెట్టుబడి అని స్పష్టం చేశారు.

జాతీయ, అంతర్జాతీయ టెలివిజన్ ప్రేక్షకులకు అందించేందుకు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ అధికారిక ప్రసార భాగస్వామిగా ఉంది. దేశవ్యాప్తంగా 1500 పైగా స్క్రీన్లలో ఈ మ్యాచ్‌లను ప్రదర్శించడానికి స్కీనాక్స్ అధికారిక స్క్రీనింగ్ భాగస్వామిగా వ్యవహరించనుంది. ఇక అంతర్జాతీయ లీగ్‌గా విస్తరించడంతో పాటు వాణిజ్యపరంగా క్రీడా ప్రాపర్టీగా తీర్చిదిద్దే బాధ్యతతో మైఆసియా వ్యూహాత్మక భాగస్వామిగా జతకట్టింది. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి, ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ బీహెచ్ అనిల్ కుమార్, వైస్ చైర్మన్ సంజీవ్ సింగ్ పాల్గొన్నారు.

# అనుమతులు లేని నవోదయ కోచింగ్ సెంటర్లకు వత్తాసు పలుకుతున్న డీఈవో సస్పెండ్ చేయాలి

### - ఎస్ ఎఫ్ ఐ, యు ఎస్ ఎఫ్ ఐ, ఆర్ పి ఎస్ ఎఫ్, పి ఆర్ ఎస్ వై ఎఫ్, బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి, యువజన సమాఖ్య




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** ఎమ్మిగ నూరు పట్టణంలో అనుమతులు లేని నవోదయ కోచింగ్ సెంటర్ల కు వత్తాసు పలుకుతున్న డి వో ను వెంటనే సస్పెండ్ చేయాలి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. గురువారం ఎమ్మిగనూరు కేంద్రంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నవోదయ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని పేద విద్యార్థుల దగ్గర వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు నకిలీ రికార్డ్ షీట్లను తెప్పిస్తూ నవోదయ ప్రవేశ పరీక్షల్లో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కోచింగ్ సెంటర్లను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. పాఠశాలల్లోని విద్యార్థులు వివిధ కోచింగ్ సెంటర్లో ఉంటూ బడి ఈడు పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా బోగస్ హాజరు వేస్తున్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ గారని సస్పెండ్ చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని హెచ్చరించడం జరిగింది, పట్టణంలోని విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్ యాజమాన్యమైన, ఒక ప్రభుత్వ ఉద్యోగి అయ్యి ఉండి కూడా దాదాపు 25 సంవత్సరాలకు పైగా నవోదయ కోచింగ్ సెంటర్ ను నిర్వహిస్తూ ,అనేక నకిలీ రికార్డ్ షీట్ లను తెప్పిస్తూ నవోదయ ప్రవేశ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడుతూ , ధనార్జనే ధ్యేయంగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నవోదయ సీట్లను దూరం చేస్తూ ,విద్యా హక్కు చట్టాలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అని మరిచిపోయి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కొంతమంది ఉద్యోగులతో మరియు మండల విద్యాశాఖ అధికారుల అండదండలతో తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ బడిలో ఉండాల్సిన విద్యార్థులను తన కోచింగ్ సెంటర్లో ఉంచుకుంటూ , జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆ విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లకుండా కూడా ఆ పాఠశాలల హెచ్ఎం లతో బోగస్ హాజరు శాతం వేయిస్తూ , ఆ కోచింగ్ సెంటర్ల లో ఉండే విద్యార్థుల ను ఉదయం 6 నుండి రాత్రి 9 వరకు సీట్ల కొరకు ఆ విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతూ వారి బాలల హక్కులను హరింప చేస్తూ నవోదయ కోచింగ్ సెంటర్లు విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారని కావున ఇటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లను జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ తక్షణమే సీజ్ చేసి ఆ విద్యార్థులను వారి పాఠశాలలకు వెళ్లేలా చూడాలని , త్వరలో నవోదయ కోచింగ్ సెంటర్లపై దశలవారీగా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారు డిమాండ్ చేశారు.

# 19 నుండి 23 వరకు శిల్పారామంలో పూంపుహార్ "మెగా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో"

**- 19న ప్రారంభించనున్న తమిళనాడు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా - తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్**





**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** ఈ నెల 19 నుండి 23 వ తేదీ వరకు శిల్పారామంలో పూంపుహార్ పేరుతో "మెగా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో" నిర్వహిస్తున్నట్లు తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వెల్లడించారు. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ అయిన తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ "పూంపుహార్" పేరుతో 19 నుండి 23 వరకు శిల్పారామంలో "మెగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో" లో తమిళనాడు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన నైపుణ్యం కలిగిన కళాకారులు తయారు చేసిన అనేక రకాల అద్భుతమైన హస్తకళా ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శన ద్వారా తమిళనాడు వైవిధ్యమైన సాంప్రదాయ హస్తకళా వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేయడం జరుగుతుందని వివరించారు. ఈరోజు ఆయన విడుదల చేసిన ప్రకటన లో ఈ ప్రదర్శనను తమిళనాడు ప్రభుత్వ సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా 19 న ఉదయం గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. అమృత జ్యోతి హాజరు కానున్నారు. ఈ ప్రదర్శనలో కాంస్య విగ్రహాలు, ఇత్తడి సంప్రదాయ దీపాలు, తంజావూరు చిత్రాలు, తంజావూరు ఆర్ట్ ప్లేట్లు, పేపియర్-మాచే బొమ్మలు, చెక్క శిల్పాలు, రాతి శిల్పాలు, ఇత్తడి కళాఖండాలు, మట్టి మరియు టెర్రకోట ఉత్పత్తులు, చెరకు/కేన్ ఫర్నిచర్, అరటి నార ఉత్పత్తులు, జనపనార (జ్యూట్) ఉత్పత్తులు, తాటి ఆకుల ఉత్పత్తులు, ఫ్యాషన్ ఆభరణాలు, ధూప ద్రవ్యాలు, సుగంధ ద్రవ్యాలు, చేతితో తయారు చేసిన వస్త్రాలు , చేనేత ఉత్పత్తులు, తదితర అనేక సాంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వివరించారు.

# గిరిధారి ఎగ్జిక్యూటివ్ పార్క్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు

**అయోధ్య రామ్ లల్లా రూపంలో దర్శనమిస్తున్న విఘ్నేశ్వరుడు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** గిరిధారి ఎగ్జిక్యూటివ్ పార్క్ కమ్యూనిటీలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగుతున్నాయి. ఈ సంవత్సరం ప్రత్యేక ఆకర్షణగా అయోధ్యలోని బాలరాముని (రామ్ లల్లా) భంగిమలో రూపుదిద్దుకున్న గణపతి ప్రతిమను ప్రతిష్ఠించి, అత్యంత సంప్రదాయబద్ధంగా నిత్య పూజలు మరియు హారతులు నిర్వహిస్తున్నారు.

కమ్యూనిటీ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో వేడుకల్లో పాల్గొనేలా ఈ ఉత్సవాలను ఈ ఆదివారం వరకు వైభవంగా నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విలసిల్లుతోంది.

ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు రంగారావు గారు మాట్లాడుతూ, "మన కమ్యూనిటీలో భక్తిభావం, సోదరభావం పెంపొందేలా ఈ వేడుకలను ప్లాన్ చేశాం. రామ్ లల్లా రూపంలో ఉన్న గణపయ్యను దర్శించుకోవడానికి నివాసితులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ విజయ్ గారు, జాయింట్ సెక్రటరీ చంద్రకాంత్ గారు, అలాగే కల్చరల్ కమిటీ ప్రతినిధులు రేఖ గారు, శ్యామల గారు, మోనిక గారు మరియు కమ్యూనిటీ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. భక్తులందరూ ఆదివారం వరకు జరిగే ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

# పోరాటాల స్ఫూర్తితో ఆధునిక తెలంగాణ

(1వ పేజీ తరువాయి)

ఆదాయం రూ.4,18,931కు చేరిందని, ఇది దేశ తలసరి ఆదాయం కంటే దాదాపు 91 శాతం అధికమని తెలిపారు. అభివృద్ధి అంకెల్లో మాత్రమే కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. రైతు సంక్షేమానికి రూ.1.72 లక్షల కోట్లు ఖర్చు చేశామని సీఎం తెలిపారు. ప్రభుత్వ మద్దతుతో వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచిందని చెప్పారు. భూభారతి చట్టంతో భూ పరిపాలనలో సంస్కరణలు, భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలు ప్రారంభించామని..5.94 లక్షల మంది రైతులకు పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేశామని తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయపోరాటం చేస్తున్నామని.. పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, ఎస్ఎల్‌బీసీ తదితర ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహాలక్ష్మి, గృహజ్యోతి వంటి పథకాలను ప్రారంభించినట్లు చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 3.42కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని, 15 లక్షలకు పైగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ల కింద సుమారు రూ.31వేల కోట్లు అందించామని చెప్పారు. మరో 2.25లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పప్పుల అంజిరెడ్డికి సముచిత స్థానం

**- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరణ**

**- పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని వెల్లడి**



**మేడ్చల్ /మేడిపల్లి / సెప్టెంబర్ 16/వన్ నేషన్ :** మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. స్థానిక నాయకుడు పప్పుల అంజి రెడ్డికి పార్టీ హైకమాండ్ సముచిత ప్రాధాన్యత కల్పించింది. ఇందులో భాగంగా ఆయన్ను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నియమి స్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.డి సి సి అధ్య క్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఈ నియామకపు ఉత్తర్వులను జారీ చేయగా, ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత బలోపేతం లో అంజిరెడ్డి సేవలు కీలక మని ఉత్తర్వుల్లో పేర్కొన్నా రు.ఈ సందర్భంగా పదవిని స్వీకరించిన పప్పుల అంజి రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన తోటకూర వజ్రేష్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. భవిష్యత్తులో మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ విమోచన, విలీన మరియు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు

**దొరల దాష్టికానికి ముగింపు పలికిన చారిత్రక రోజు -- సెప్టెంబర్ 17**




**బడంగ్‌పేట్, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక మరుపురాని చారిత్రక ఘట్టమని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్, నాదర్గుల్ జీహెచ్ఎంసీ 57వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17 సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రజాభవన్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ... నిరంకుశ రాచరిక పాలన సంకెళ్లను తెంచుకుని, దొరల దాష్టికానికి ముగింపు పలికి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న రోజు సెప్టెంబర్ 17 అని అన్నారు.

తెలంగాణ భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య ప్రస్థానానికి బాటలు పడ్డాయని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన సాయుధ పోరాట యోధుల త్యాగాలను, అమరుల రక్త తర్పణాలను ఈ సందర్భంగా సగర్వంగా స్మరించుకున్నారు. వారి త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాస్వామ్య విలువలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ విమోచన, విలీన మరియు ప్రజాపాలన దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రజక వైస్ చైర్మన్ బంగారు బాబు, నాదర్గుల్ 57వ డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, 61వ డివిజన్ అధ్యక్షులు బంగారు అశోక్, మాజీ కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టగల జగన్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, కుమార్ గట్టు బాలకృష్ణ, పెత్తుల ఆనందరెడ్డి, మల్లారి శ్రీధర్ రెడ్డి, యాతం కుమార్ యాదవ్, రామిడి వేణుగోపాల్ రెడ్డి, మర్రి తిరుపతిరెడ్డి, సంతోష్, వంశీ, నాగరాజ్, మనోహర్, భానుకిరణ్, మర్రి చంద్రకాంత్ రెడ్డి, షైన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు సత్తెనపల్లి కనకయ్య వారసురాలు మంజుల రాణి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



**బడంగ్‌పేట్, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్):** తెలంగాణ ఉద్యమకారుల, సాయుధ పోరాట యోధుల వారసులను ప్రభుత్వాలు గుర్తించకపోవడం, వారికి కనీస ప్రాధాన్యత ఇవ్వకపోవడం తీవ్ర బాధాకరమని గుర్రంగూడ శ్రీనివాసపురం కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బడంగ్‌పేట్ సర్కిల్, నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ శ్రీనివాసపురం కాలనీలో స్వాతంత్ర్య సమరయోధుడు సత్తెనపల్లి కనకయ్య వారసురాలు మంజుల రాణి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధులు సత్తెనపల్లి కనకయ్య, బొమ్మగాని ధర్మభిక్షం, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, చామల లచ్చయ్య, చంద్రయ్య, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. తెలంగాణ స్వేచ్ఛాయుత పాలన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరుల త్యాగాలు కలకాలం నిలిచిపోతాయన్నారు. వారి విమోచన పోరాట స్ఫూర్తితోనే భావితరాలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాటి సాయుధ పోరాట వీరుల వారసులను ప్రభుత్వాలు తక్షణమే గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు, స్థానికులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి స్టేషన్ అభివృద్ధి పనులు తనిఖీ





హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్): హైదరాబాద్ డివిజన్ సౌత్ సెంట్రల్ రైల్వే అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ డి. ఎస్ రామారావు మల్కాజిగిరి స్టేషన్ అభివృద్ధి పనులను ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, సిగ్నల్ అండ్ టెలికామ్ , గతి శక్తి అధికారులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. అనంతరం రామారావు ను జెడ్ ఆర్ యు సీ సీ మెంబర్, ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూర్, మల్కాజిగిరి స్టేషన్ మేనేజర్ శంషాహుల్ హాక్ ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో పలువురు రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నా వంతు కృషి చేస్తా - మేడిపల్లి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గా యాసారం మహేష్



మేడ్చల్,మేడిపల్లి/సెప్టెంబర్ 17/వన్ నేషన్ : పార్టీ బలోపేతమే ధ్యేయం గా ముందుకు వెళ్లనున్నట్లు మేడిపల్లి కాంగ్రెస్ కమిటీ నూతన వైస్ ప్రెసిడెంట్ యాసారం మహేష్ ప్రకటించారు. మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా తనను ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, ఈ అవకాశం కల్పించిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞ తలు తెలిపారు.ఈ సంద ర్భం గా యాసారం మహేష్ మాట్లాడుతూ.. తనపై బాధ్యత ఉంచిన కాంగ్రెస్ పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయబోనని స్పష్టం చేశారు. స్థానిక స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేం దుకు అందరితో కలిసి సమన్వయంతో పనిచేస్తా ని తెలిపారు. కేవలం రాజకీ య కార్యకలాపాలకే పరి మితం కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా శ్రమిస్తానని వెల్లడించారు. ప్రజాక్షేత్రంలో నిలిచి ప్రజల కష్టాలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని యాసారం మహేష్ ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..

### శివాలయంలో ప్రత్యేక పూజలు



హైదరాబాద్ /సెప్టెంబర్ 17/ వన్ నేషన్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఎల్బీనగ ర్ ప్రాంతంలోని లింగోజిగూ డ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ (BJP) నాయ కులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించా రు. ప్రధాని మోడీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధి ల్లాలని, దేశానికి మరింత సేవ చేసే అదృష్టం కలగాల ని ఆకాంక్షిస్తూ స్థానిక శివాల యంలో ప్రత్యేక అభిషేకం, అర్చనలు జరిపారు. దేశ వ్యాప్తంగా ప్రధాని జన్మదినా న్ని 'సేవా దివస్' మరియు సేవా పక్షోత్సవాలుగా జరు పు కుంటున్న నేపథ్యంలో, ఎల్బీనగర్‌లోని బీజేపీ శ్రేణు లు ఈ ఆధ్యాత్మిక కార్యక్ర మానికి శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా శివాల యంలో అర్చకులు వేద మంత్రోచ్చా రణల మధ్య ప్రధాని మోడీ పేరున రుద్రా భిషేకం, విశేష పూజలు నిర్వహించారు. దేశ ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న తమ ప్రియతమ నేతకు దైవానుగ్రహం ఎల్ల ప్పుడూ ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు.అలాగే లింగోజిగూడ డివిజన్ ప్రతి ఇంటి వద్ద ఆశీర్వాద దీపం వెలిగించారు.ఈ కార్యక్ర మంలో లింగోజి గూడకు చెందిన పలువురు ప్రముఖ బీజేపీ నాయకులు డాక్టర్ భాస్కర్ రావు కనతాల, గుండె కిరణ్ కుమార్, బోస్ లే శ్రీనివాస్ రావు మరియు ఇతర సీనియర్ నాయకులు స్థానిక కార్యకర్త లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. పూజా కార్యక్రమాల అనంత రం ప్రధాని మోడీ రాజకీయ ప్రస్థానం, దేశానికి ఆయన అందిస్తున్న సేవలను నాయ కులు కొనియాడారు.

# ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా వికలాంగులకు సైకిళ్ల పంపిణీ




ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 17 డి కాసిం (వన్‌నేషన్): రాష్ట్ర పార్టీ సూచనల మేరకు మరియు కర్నూలు జిల్లా ఇన్చార్జ్ సంధి రెడ్డి శ్రీనివాసులు గారి మేరకు మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమతోట రామకృష్ణ గారి సూచనల మేరకు మరియు కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ గారి ఆధ్వర్యంలో ఈరోజు ఎమ్మిగనూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో ఈరోజు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని వికలాంగులకు 20 సైకిల్ రిక్షాలను వారి సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది.

సేవే లక్ష్యం -- సమాజమే కుటుంబం..అర్హులైన వారికి అండగా నిలుస్తూ, వారి స్వావలంబనకు తోడ్పడేలా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ గారు మాట్లాడుతూ మన ప్రియతమ నేత భరతమాత ముద్దుబిడ్డ అయినా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మరొక్కసారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.... మన భారతదేశంలో 25 సంవత్సరాలలో ఒక్కరోజు సెలవు లేకుండా మన దేశానికి సేవలందించిన ఘనత నరేంద్ర మోడీ గారికి దక్కుతుంది, ప్రపంచ దేశాలు మన భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయాల గురించి గొప్ప కీర్తిని సంపాదించుకున్నాయంటే దానికి ముఖ్య కారణం మోడీ గారి కృషి మరియు ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలు బడుగు బలహీన వర్గాలకు గొప్ప నిదర్శనం,మోదీ గారి నాయకత్వంలో సేవ, సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో దేశం ముందుకు సాగుతోంది. మోదీ అంటే ఒక దైవశక్తి కాబట్టి మనం మోడీ గారి పుట్టినరోజును శ్రీరామునికి ఉడత భక్తిగా మనం ఎమ్మిగనూరు అసెంబ్లీ కార్యాలయంలో మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజులపాటు సేవా కార్యక్రమాలు జరుపుతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కో -కన్వీనర్ తోగోట నరసింహులు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ, ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మజార లోకేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి చిరుతపల్లి ఈరన్న, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, పట్టణ బిజెపి సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, ఎమ్మిగనూరు టౌన్ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, ఎమ్మిగనూరు టౌన్ ఉపాధ్యక్షులు వెల్డింగ్ వెంకటేష్, నందవరం ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కల్లేలు శివ, నందవరం మండలం ఉపాధ్యక్షులు మెకానిక్ శీను,నందవరం మండలం ఓబిసి మోర్చా అధ్యక్షులు పరశురాముడు, నందవరం మండలం బీజేవైఎం అధ్యక్షులు వాల్మీకి దండు వీరేష్, ఎమ్మిగనూరు టౌన్ యువ నాయకులు కేశవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అడ్వకేట్ మహేశ్వరీ, మాజీ పట్టణ అధ్యక్షులు జట్టప్ప, సీనియర్ నాయకులు ఘనప వీరేష్, మాజీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మహేశ్వరి, బిజెపి నాయకులు కేశవ్, నాయకులు మరియు కార్యకర్తలు శివ, కాసిం, పంపయ్య, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు..

## లింగోజిగూడలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం..

### - బీజేపీ నేతల ఆధ్వర్యంలో వేడుకలు




హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వన్‌నేషన్): తెలంగాణ విమోచన దినో త్సవాన్ని పురస్కరించుకుని ఎల్బీనగర్ పరిధిలోని లింగోజిగూడ ఎస్ బీ ఐ కాలనీ చౌరస్తా లో భారతీ య జనతా పార్టీ (బీజేపీ) నాయకుల ఆధ్వర్యంలో విమోచన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కోసం ప్రాణాలర్పించిన అమరుల ను, స్వాతంత్ర్య సమరయో ధులను స్మరించుకుంటూ స్థానికంగా ప్రత్యేక కార్యక్ర మాలు చేపట్టారు.ఈ వేడుక ల్లో భాగంగా బీజేపీ నాయ కులు జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ "తెలంగాణ ప్రజలకు నిజాం రజాకార్ల పాలన నుంచి విముక్తి లభించి సెప్టెంబర్ 17వ తేదీతో చారిత్రక ప్రాధాన్యం చేకూరింది. ఎంతోమంది వీరుల పోరాటాలు, ఆత్మత్యాగాల ఫలితంగానే తెలంగాణ గడ్డపై స్వేచ్ఛా పవనాలు వీచాయి. నాటి చారిత్రక ఘట్టాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది" అని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అమరుల ఆశయ సాధనకోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో లింగోజిగూడకు చెందిన పలువురు ప్రముఖ బీజేపీ నాయకులు డాక్టర్ భాస్కర్ రావు కానతాల, గుండె కిరణ్ కుమార్, బోస్ లె శ్రీనివాస్ రావు,స్థానిక కౌన్సిలర్లు/కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సుస్థిరతతోనే పెట్టుబడులు!

(1వ పేజీ తరువాయి)

జమ చేస్తున్నారు' అని తెలిపారు. ప్రపంచంలో వివిధ దేశాలు సంక్షోభంలో కూరుకుపోతున్న వేళ నరేంద్ర మోదీ దేశానికి మంచి నాయకత్వం అందించారని.. ఆత్మనిర్భర్ భారత్, వోకల్ ఫర్ గ్లోబల్ విధానాలతో మేకిన్ ఇండియా కానట(స్ఫ)ప్తను బలోపేతం చేశారని ప్రశంసించారు. 'గతంలో రక్షణ పరికరాలను దిగుమతి చేసుకునేవాళ్లం, ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరాం. టెక్నాలజీని పూర్తి స్థాయిలో అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీయే. మహిళా సంక్షేమం, సాధికారత కోసం ఆయన కృషి అపూర్వం.. బేటీ బచావో-బేటీ పఢావో, లఖ్‌పతి దీదీ స్కీంలు ఇందుకు నిదర్శనం. ఉజ్వల పథకం ద్వారా క్లీన్ ఫ్యూయల్‌ను ప్రోత్సహిస్తున్నారు. ముద్ర పథకం పెట్టుబడులు సమకూరుస్తోంది. స్వయం సహాయక సంఘాలు నమ్మకాన్ని పెంచుతున్నాయి. నారీశక్తి అధినియం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నారు. ఇది గేమ్ చేంజర్ కాబోతోంది' అని చెప్పారు. దేశం మొత్తానికి ఒకే పవర్ గ్రిడ్ ఏర్పాటు చేసిన ఘనత మోదీదేనని సీఎం పేర్కొన్నారు. 'దేశం నలుమూలలకూ కనెక్టివిటీ పెంచారు. వందే భారత్ రైళ్లను ప్రారంభించారు.. బుల్లెట్ ట్రైన్లు రాబోతున్నాయి. నదుల అనుసంధానం మాత్రం పెండింగ్‌లో ఉంది.. ఇది కూడా మోదీ ద్వారానే సాధ్యమవుతుంది.

## మోదీ@ 76

(1వ పేజీ తరువాయి)

మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని సహా పలువురు ప్రపంచ నేతలు ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరపున భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కూడా ప్రధానికి శుభాకాంక్షలు తెలిపింది. ఇక ప్రధాని పుట్టినరోజు సందర్భంగా 'ఆశీర్వాద్ కా దియా' అనే ప్రత్యేక పాట ను సంగీత దర్శకుడు అమన్‌పంత్, గాయని స్నేహ శంకర్ రూపొందించి.. ఆయనకు అంకితమిచ్చారు.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.